# SLIP TEST - 1

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 min.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. మొదటి జతలోని సమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.
మిసిమి కొండలు : అరుణాచల్ ప్రదేశ్
నల్లమల కొండలు : ......................
2. మూడు హిమాలయ నదులు మరియు వాని ఉపనదుల వలన విశాలమైన ఉత్తర మైదానం ఏర్పడింది.
అవి i) గంగానది ii) సింధూనది, iii) ................ మూడవ నది పేరేమి?
3. ఆరావళీ పర్వతాల వర్షచ్ఛాయ ప్రాంతంలో గల ఎడారి ఏది?
i) సహారా ఎడారి ii) థార్ ఎడారి iii) అటకామా

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. క్రింది పట్టికను పూరించండి.

| సరస్సు | రాష్ట్రం | మంచినీటి / ఉప్పునీటి సరస్సు |
|---|---|---|
| కొల్లేరు | | |
| చిల్కా | | |

5. థార్ ఎడారిలో శుష్క వాతావరణం ఉండడానికి గల కారణమేమి? నీటి కొరతను అధిగమించడానికి ప్రభుత్వం ఏ చర్య తీసుకుంది?
6. హిమాలయ నదులు జీవనదులు కావడానికి గల కారణాలు ఏవి?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. ద్వీపకల్ప పీఠభూమిలో గల తీరమైదానాల గూర్చి తెలపండి?
8. భారతదేశ శీతోష్ణస్థితిని, వ్యవసాయాన్ని హిమాలయాలు ఎలా ప్రభావితం చేస్తున్నాయి?

### SECTION - 4 $1 \times 8 = 8$

9. మీకివ్వబడిన భారతదేశపటం నందు క్రింది ప్రదేశంను గుర్తించండి.
a) భారతదేశపు దక్షిణ అంచు
b) నీలగిరులలో ప్రఖ్యాతిగాంచిన వేసవి విడిది
c) ఖనిజ వనరుల సంవృద్ధిగా ఉన్న భారతదేశపు పీఠభూమి
d) తూర్పుకనుమలలో ఎత్తైన శిఖరం

# SLIP TEST - 2

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 min.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. దేశం మొత్తం ఆదాయం ÷ దేశ జనాభా .............

ఎ) జాతీయాదాయం బి) తలసరి ఆదాయం సి) మానవాభివృద్ధి

2. మొదటి జతలోని సమాచారం ఆధారంగా రెండవ జతను పూరించండి.

పాఠశాల విద్యా విప్లవం : హిమాచల్ ప్రదేశ్

కుదంకుళం అణువిద్యుత్ కేంద్రం : .................

3. IMR ను విస్తరించండి ?

i) సహారా ఎడారి ii) థార్ ఎడారి iii) అటకామా

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచబ్యాంక్ ఉపయోగించిన ప్రామాణికాలు ఏవి?

5.

| రాష్ట్రం | శిశు మరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

పై పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

i) నికర హాజరు శాతం అనగా నేమి?

ii) శిశుమరణాలు తక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

6. ఏవైనా 4(నాలుగు) ప్రజాసదుపాయాలను పేర్కొనండి.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. మీ గ్రామానికి / పట్టణానికి లేదా ప్రాంతానికి కొన్ని అభివృద్ధి లక్ష్యాలను పేర్కొనండి.

8. "హిమాచల్‌ప్రదేశ్‌లో పాఠశాల విప్లవం" గా పరిగణించబడుతున్న దానిని మరింత లోతుగా చూద్దాం. మార్పు రావడానికి ఎన్ని అంశాలు కలిసి రావాలో ఇది తెలియచేస్తుంది. అభివృద్ధి అనేది నిజంగానే చాలా సంక్లిష్టమైన విషయం"

ప్ర. "పాఠశాల విద్యా విప్లవం" సాధించడానికి హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవి ?

## SECTION - 4 $1 \times 8 = 8$

9. భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయుః ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| ఇండియా | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

i) మానవాభివృద్ధిలో భారతదేశ స్థానం ఎంత?

ii) మానావాభివృద్ధి నివేదికను ప్రచురించిన సంస్థ ఏది?

iii) ఏ రెండు దేశాల ఆయుఃప్రమాణం సమానంగా ఉంది?

iv) మానావాభివృద్ధి నివేదికలో తీసున్న ప్రామాణికాలు ఏవి?

# SLIP TEST - 3

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time :**

### SECTION - 1 3 × 1 = 3

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. మొదటి జతలోని సమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.
   రైతు : వ్యవసాయం వడ్డీవ్యాపారి : ............
2. దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువుల, సేవల, అంత్యవిలువను ఏమంటారు?
   ఎ) జాతీయాదాయం బి) తలసరి ఆదాయం సి) మానవాభివృద్ధి
3. క్రింది వాటిలో జాతీయాదాయంలో కలవని అంశం
   i) హోటల్ యజమాని ఆదాయం ii) చిల్లర వర్తకుని ఆదాయం iii) గృహిణి సేవలు

### SECTION - 2 3 × 2 = 6

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. క్రింది పట్టిక పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

   i) నేటికీ అత్యధికంగా ఉపాధిని అందిస్తున్న రంగం ఏది?
   ii) '2009-10' ఆర్థిక సంవత్సరంలో ఎంతమంది కార్మికులు పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్నారు.
5. ఆర్థిక వ్యవస్థలోగల ప్రధానమైన రంగాలు ఏవి?
6. "ప్రచ్ఛన్న నిరుద్యోగం" అంటే ఏమిటి? అది ఏ రంగంలో ఉంది?

### SECTION - 3 2 × 4 = 8

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. దిగువ తెలిపిన వృత్తుల వారిని వ్యవసాయం, పరిశ్రమ, సేవారంగాలు క్రింద వర్గీకరించండి.
   **వృత్తి** **రంగం (వర్గీకరణ)**
   i) పూలసాగు
   ii) కాల్ సెంటర్ ఉద్యోగి –
   iii) పూజారి / మతబోధకుడు –
   iv) కర్మాగారంలో పని చేసే కార్మికుడు –
8. సేవారంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది ?

### SECTION - 4 1 × 8 = 8

9. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు అంటే ఏమిటి. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు వేతనాలు, ఉద్యోగభద్రత, వైద్యంలాంటి అంశాలలో రక్షణ అవసరమని నీవు భావిస్తున్నావా? ఎందుకు?

# SLIP TEST - 4

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time :**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. క్రింది రాష్ట్రాలను ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి.

 కేరళ, తెలంగాణా, మధ్యప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్

2. ఐలా అనేది ఒక

 i) సునామీ ii) పెను తుఫాను iii) భూకంపం

3. మొదటి జతలోని సమాచారం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

 i) న్యూఢిల్లీ : ఇండియా ii) వార్సా : .............

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. "వాతావరణం" మరియు "శీతోష్ణస్థితి" లను నిర్వచించండి.

5. ఇవ్వబడిన భారతదేశపటంను చదివి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.




 i) జనవరి నెలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే రాష్ట్రాలు ఏవి ? (ఏవైనా రెండు)

 ii) జనవరి నెలలో నమోదు అయ్యే 25°c రాష్ట్రాలు ఏవి? (ఏవైనా రెండు)

6. క్రింద ఇవ్వబడిన భారతదేశపటంను చదివి ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.




i) భారతదేశంలో మొదట ఋతుపవనాల ప్రవేశించే రాష్ట్రం ?

ii) ఋతుపవనాలు చివరిగా ప్రవేశించే రాష్ట్రం ఏది?

## SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. భారతదేశంలో గల వివిధ కాలాల గూర్చి తెల్పండి.

8. శీతోష్ణస్థితి వాతావరనాలను ప్రభావితం చేసే అంశాలు ఏవి?

## SECTION - 4 $1 \times 8 = 8$

9. క్రింది పేరాగ్రాఫ్ చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

"హైదరాబాదులో తరచు కురుస్తున్న అకాల వర్షాల వల్ల వాతావరణశాఖ అధికారులు ఆశ్చర్యపోతున్నారు. దేశంలోని వాతావరణాన్ని అంచనా వేయడం రానురాను మరింత కష్టతరం అవుతుంది అని వాతావరణ నిపుణులు చెపుతున్నారు. గత రెండు సం॥గా వాతావరణ వ్యవస్థలో అసాధారణ మార్పులు గమనిస్తున్నాం.

ప్ర. భూగోళం వేడెక్కడానికి మరియు శీతోష్ణస్థితి మార్పులకు కారణం ఏమిటి?
ఈ సమస్యను పరిష్కరించడానికి మనం ఏం చేయాలి?

# SLIP TEST - 5

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time :**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. పుట్టుక ఆధారంగా భారతదేశ నదీవ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి
   i) హిమాలయ నదులు ii) ..........................
2. దిగువ ఇచ్చిన వానిలో భిన్నమైన వానిని గుర్తించండి.
   i) సింధూనది ii) గంగా iii) బ్రహ్మపుత్ర iv) గోదావరి
3. ద్వీపకల్ప నదులలో పెద్దది ఏది?

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. "నీటి పరిరక్షణ" గూర్చి ఏమైనా రెండు నినాదాలు తెలపండి?
5. హివారేబజార్‌లో నీటి సంరక్షణకు చేపట్టిన పనులు ఏవి?
6. భూగర్భజలాలు అందరికీ చెందిన వనరులు" – మీ అభిప్రాయం వివరించండి.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. "ఉపరితల నీటి వనరులలో 70% కలుషితం అయ్యాయి" కారణం ఏమిటి?
8. క్రింది ఇవ్వబడిన పటం చూసి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.



*గంగా, బ్రహ్మపుత్రల సంగమం*

   i) పైపటంలో చూపిన కొన్ని నదుల పేర్లు వ్రాయండి ?
   ii) అస్సాం రాష్ట్రంలో ప్రవహిస్తున్న నది పేరు ?
   iii)కలకత్తా ఏ నదీ తీరంలో ఉంది.
   iv)గంగానదికి గల ఉపనదులు రెండింటిని తెలపండి.

### SECTION - 4 $1 \times 8 = 8$

9. హిమాలయ నదీ వ్యవస్థ, ద్వీకల్పనదీ వ్యవస్థలో గల నదుల గూర్చి వివరించండి.

# SLIP TEST - 6

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time :**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. జన సాంద్రత అనగానేమి ?
2. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు ?
3. 2011 జనగణన ప్రకారం భారతదేశ జనాభా ఎంత?

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాలలో జనాభా సాంద్రత ఎక్కువగా ఉంది? దానికి ఏవైనా రెండు కారణాలు వ్రాయుము.
5. జనాభా నియంత్రణపై రెండు నినాదాలు వ్రాయుము.
6. పై చదువులకు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు అవకాశాలు లభిస్తున్నాయా?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్నీ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7.




1) పై కమ్మీ రేఖాచిత్రం దేనిని సూచిస్తున్నది?
2) 1961లో నమోదయిన స్త్రీ పురుష నిష్పత్తి ఎంత ?
3) ప్రస్తుతం భారతదేశంలో స్త్రీ పురుష నిష్పత్తి ఎలా ఉంది .
4) స్త్రీల సంఖ్య 935 కంటే తక్కువ ఎన్నిసార్లు నమోదయింది?

8. మనదేశ అభివృద్ధిని అక్షరాస్యత ఏ విధంగా ప్రభావితం చేస్తుంది ?

### SECTION - 4 $1 \times 8 = 8$

9. లింగనిష్పత్తిలోని తేడాలు (ఎక్కువ మరియు తక్కువ) కారణంగా సమాజంలో పడే ప్రభావాలను పేర్కొనండి.

# SLIP TEST - 7

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 1 hr.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. మహానగరాలు అని వేటిని అంటారు ?
2. కొన్ని ప్రదేశాలు చక్కని నివాస ప్రాంతాలుగా ఎక్కువ మందిని ఆకర్షించడానికి గల కారణం ఏమిటి?
3. పట్టణీకరణ అనగానేమిటి?

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? భారతదేశంలో ఉన్న ఏవైనా రెండు విమానాశ్రయ నగరాల పేర్లు వ్రాయుము.
5. నివాస ప్రాంతం అంటే ఏమిటి?
6. కొన్ని ఇతరదేశ విమానాశ్రయ నగరాలను పేర్కొనండి.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. "శతాబ్దకాలంలో విశాఖపట్టనం జనాభా గణనీయంగా పెరిగాంది" ఎందుచేత?
8. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు ఉంటున్న ప్రాంతం నుండి ఒక్కో ఉదామరణ ఇవ్వండి.

### SECTION - 4 $1 \times 8 = 8$

9. పట్టణీకరణ వలన ఉత్పన్నమయ్యే సమస్యలు తెలపండి.

# SLIP TEST - 8

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 min.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. 'కాలానుగుణ వలస' అనగానేమి?
2. 'జన్మస్థానం' అనగానేమి?
3. భారతదేశంలో 2001 లెక్కల ప్రకారం ఎంతమంది ప్రజలు వలస వెళ్ళారు?

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. 'కోపి' అనగా నేమి?
5. కాలానుగుణ వలసలకు రెండు ముఖ్య కారణాలు ఏవి?
6. చెరకు నరికేవాళ్ళకు ఆపనిలో ఆరు నెలలు మాత్రమే ఎందుకు ఉపాధి లభిస్తుంది? మిగిలిన ఆరు నెలల్లో వాళ్ళు ఏ పనులు చేస్తుంటారు?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. వలస వెళ్ళినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా? మీ సమాధానానికి కారణాలు ఇవ్వండి.
8. ఈ క్రింది వాటిల్లో దేనిని కాలానుగుణ వలసగా పరిగణించవచ్చు? ఎందుకు?

1) ఒక సంవత్సరం పాటు హైదరాబాదులో బేల్దారి పనిచేయటానికి ప్రకాశం జిల్లానుండి కార్మికులు వెళ్ళడం.

2) 'కోతల పనికి' ఒక జిల్లా నుండి మరొక జిల్లాకి మూడు నెలల వెళ్ళడం.

3) వివాహం కారణంగా తల్లిదండ్రుల ఇంటి నుంచి భర్త ఇంటికి స్త్రీ వెళ్ళడం.

### SECTION - 4 $1 \times 8 = 8$

9. "వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు" దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.

# SLIP TEST - 9

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 min.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. ఒక హెక్టార్‌కి ఎన్ని చదరపు మీటర్లు?
2. భూమిని కొలవడానికి ఉపయోగించే ప్రమాణిక కొలమానము ఏమి?
3. భారతదేశ గ్రామాలలో ప్రధాన ఉత్పత్తి కార్యకలాపం

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. 'పర్షియన్ వీల్' అనగా నేమి?
5. ఏవైనా నాలుగు వ్యవసాయేతర పనులను పేర్కొనుము.
6. 'MGNREGA' ను విస్తరించుము.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. గ్రామీణ ప్రాంతాలలో "బహుళ పంటలు" సాగు చేయానికి గల కారణములు ఏమిటి?
8. క్రింది పట్టిక భారతదేశంలో సాగు కింద ఉన్న భూమిని మిలియన్ హెక్టార్లలో చూపిస్తుంది. ప్రక్కన ఉన్న గ్రాఫ్‌లో వీటిని పొందుపరచండి. గ్రాఫ్ ఏమి తెలియచేస్తుంది.




| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ సంఖ్య) |
|---|---|
| 1950 | 129 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

### SECTION - 4 $1 \times 8 = 8$

9. ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజవనరు. ఇప్పుడు నీటిని పొందడానికి దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతుంది. ఈ వాక్యాలను వివరించండి.

# SLIP TEST - 10

## (Lesson 10 & 11)

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 min.**

**SECTION - 1** **$3 \times 1 = 3$**

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. WTO ను విస్తరించుము.
2. తృణధాన్యాలు అని వేటిని అంటారు?
3. పట్టణ ప్రాంతాలలో ప్రతివ్యక్తి రోజుకు ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి.

**SECTION - 2** **$3 \times 2 = 6$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. బహుళజాతి సంస్థలు అనగానేమి?
5. 'SEZ' అనగానేమి?
6. భారత ఆహార సంస్థ (FCI) యొక్క ప్రధాన విధులేవి?

**SECTION - 3** **$2 \times 4 = 8$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. "ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు" ఈ వాక్యాన్ని వివరించండి.
8. ఆహారభద్రత గురించి ఈ క్రింది పోస్టరు ఏమి తెలియచేస్తుంది ?




**SECTION - 4** **$1 \times 8 = 8$**

9. "ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహారభద్రత ఉండేలా చూడగలదు" వ్యాఖ్యానానికి మద్దతుగా వాదనలు పేర్కొనండి.

# SLIP TEST - 11

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts.**

**SECTION - 1** **$3 \times 1 = 3$**

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. 'కాసర్‌గోడ్' కల రాష్ట్రం
   ఎ) హిమాచల్ ప్రదేశ్ బి) కేరళ సి) గుజరాత్
2. 'ఎండోసల్ఫాన్' అనేది ఒక
   ఎ) పురుగుమందు బి) శీతల పానీయం సి) ఏదీకాదు
3. 'చిప్కో ఉద్యమం ప్రారంభం అయిన సం॥
   ఎ) 1980 బి) 1960 సి) 1970

**SECTION - 2** **$3 \times 2 = 6$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. "సైలెంట్ స్ప్రింగ్" పుస్తకం యొక్క ఇతివృత్తం ఏమిటి?
5. "వివిధ గిరిజన తెగలవారు నివశించే ప్రాంతాలను పేర్కొనండి.
6. ముఖ్యమైన పర్యావరణ సమస్యలు ఏవి?

**SECTION - 3** **$2 \times 4 = 8$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. సుస్థిరాభివృద్ధి అంటే ఏమిటి ?
8. చిప్కో ఉద్యమం గురించి రాయండి ?

**SECTION - 4** **$1 \times 8 = 8$**

ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

9. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాలపై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు? *(AS–1)*

(లేదా)

"స్థానిక జనజీవనానికి, జీవనోపాధులకు, పరిసరాలతో సహజీవనం చేసే జీవన విధానానికి పర్యావరణం చాలా ముఖ్యమైనది. వివరించండి. *(AS–6)*

# SLIP TEST - 12

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. మిత్రరాజ్యాలనగా :
   1) ఫ్రాన్స్ 2) బ్రిటన్ 3) ...........
2. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం
3. ఐక్యరాజ్యసమితి ఏర్పడిన సంవత్సరం
   1) 1940 2) 1945 3) 1950 4) 1960

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. సైనిక వాదమనగానేమి?
5. ఐక్యరాజ్యసమితి 4 సిద్ధాంతాలు ఏవి?
6. ఈ క్రింది కాల పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| | |
|---|---|
| రష్యా విప్లవం | 1917 |
| వర్సయిల్స్ సంధి | 1919 |
| రష్యాపై జర్మనీ దండెత్తడం | 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు | 1945 |

1) 1919వ సంవత్సరంలో జరిగిన సంధి?
2) 1945లో జరిగిన 2 ముఖ్య సంఘటనలేవి?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. దురహంకార పూరిత జాతీయవాదం గురించి రాయండి.
8. సామ్రాజ్యవాదం గురించి వివరించండి.

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

9. రెండు ప్రపంచ యుద్ధాల కారణాలపై క్లుప్తంగా రాయండి. ***(AS–4)***

(లేదా)

20వ శతాబ్దపు ప్రథమ అర్థభాగంలో యుద్ధాల యొక్క వివిధ ప్రభావాలు ఏమిటి? ***(AS–1)***

# SLIP TEST - 13

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts.**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. జర్మనీ పార్లమెంట్ పేరు రీచ్‌స్టాగ్ అయితే జపాన్ పార్లమెంటు పేరు ..........
2. హిట్లర్ దాడి చేసిన రెండు విధానాలలో ఒకటి పెట్టుబడిదారి విధానం కాగా రెండవది ......
3. స్టాలిన్ రష్యాలో పంచవర్షప్రణాళికలు ప్రారంభించిన సం॥
ఎ) 1928 బి) 1930 సి) 1932

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. స్టాలిన్ అనుసరించిన జోడు విధానాలేవి?
5. సోవియట్‌లు అనగా నేమి?
6. సోషలిజం గురించి రాయండి.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. క్రింద ఇచ్చిన పటం ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1) పై పటంలో మీరు గమనించిన ఖండాలు ఏవి?
2) జపాన్ నియంత్రణలో ఉన్న దేశాల పేర్లు తెల్పండి.

8. తీవ్ర ఆర్థిక మాంద్యం గురించి రాయండి.

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

9. రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చింది. అవి ఏమిటి? వాళ్ళు ఎదర్కొన్న సవాళ్ళు ఏమిటి?

(లేదా)

జర్మనీ నాజీల ప్రాబల్యం హిట్లర్ ఉన్నతి గురించి వివరించండి.

# SLIP TEST - 14

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. ఆధునిక చైనా పితామహుడు

ఎ) సన్-యట్-సేన్ బి) మావోజెడాంగ్ సి) చియాంగ్ కైషేర్

2. చైనాలో స్థానిక సైనిక శక్తులకేమని పేరు ?

3. చైనా గణతంత్రం ఏర్పడిన సంవత్సరం

ఎ) 1959 బి) 1949 సి) 1950

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. చైనాలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఏవి?

5. గుయోమిండాంగ్ ప్రకారం 4 ప్రధాన అవసరాలేవి?

6. సన్-యెట్-సేన్ కార్యక్రమంలోని ప్రధాన అంశం

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. సన్-యెట్-సేన్ కార్యక్రమంలోని మూడు సిద్ధాంతాల గురించి వివరించండి ?

8. చైనాలో భూసంస్కరణల గురించి రాయండి.

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

9. దశాబ్దాలకాలంలో చైనాలో మహిళల పాత్రలో వచ్చిన మార్పులను గుర్తించండి. రష్యా, జర్మనీలో సంభవించిన మార్పులకూ, వీటికీ తేడాలు, పోలికలు ఏమిటి? *(AS–1)*

(లేదా)

రాచరిక పాలనను పడదోసిన తర్వాత చైనాలో 2 రకాల పాలనలు ఏర్పడ్డాయి. వీటి మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? *(AS–1)*

# SLIP TEST - 15

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

**SECTION - 1** **$3 \times 1 = 3$**

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. ముస్లింలీగు ఏర్పడిన సంవత్సరం

ఎ) 1906 బి) 1926 సి) 1936

2. 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొన్న సోషలిష్టు సభ్యుడు

ఎ) ఎమ్.ఎన్.రాయ్ బి) జె.పి. నారాయణ సి) నెహ్రూ

3. ముస్లింలీగు ప్రత్యక్ష కార్యాచరణ దినంగా ప్రకటించిన రోజు

ఎ) 16-3-1946 బి) 26-1-1950 సి) 20-3-65

**SECTION - 2** **$3 \times 2 = 6$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. స్వతంత్ర ప్రభుత్వాలు ప్రకటించిన ప్రాంతాలేవి?

5. దేశ విభజనకు దారి తీసిన పరిస్థితులు ఏవి? 2 వాక్యాలలో?

6. 1942లో క్రిప్స్ రాయబారం ఎందుకు విఫలమైనది?

**SECTION - 3** **$2 \times 4 = 8$**

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. 'తెభాగ' ఉద్యమం అనగానేమి?

8. సాధారణ ప్రజల జీవితాలను దేశ విభజన ఏ విధంగా ప్రభావితం చేసింది.

**SECTION - 4** **$1 \times 8 = 8$**

ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయుము.

9. స్వాతంత్ర్య పోరాట చివరి సంవత్సరాలలో కార్మికులను, రైతాంగాన్ని ఏ విధంగా సమీకరించారు. *(AS–1)*

(లేదా)

కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది. చర్చించండి. *(AS–1)*

# SLIP TEST - 16

## CHAPTER-17

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. రాజ్యాంగ పరిషత్ : ?

రచనా సంఘం : డా॥ బి.ఆర్. అంబేద్కర్

2. ఈ క్రింది వానిలో సమాఖ్య లక్షణము కానిది ఏది?

ఎ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన

బి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదాని ప్రక్కన మరొకటి పనిచేయుట

సి) ఉమ్మడి జాబితాలోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ చట్టాలకంటే కేంద్ర చట్టాల ఆధిక్యత

3. భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశములోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహించారు.

పై వాక్యములో తప్పును సరిదిద్ది వ్రాయుము.

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. భారత రాజ్యాంగ ప్రవేశికలో చెప్పబడిన ఏవైనా రెండు ఆదర్శాలను వ్రాయుము.

5. భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రాముఖ్యత ఏమిటి?

6. సామాజిక మార్పు కొరకు భారత రాజ్యాంగములో పొందుపరచబడిన ఏవైనా రెండు నిబంధనలేవి?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. భారతదేశములో పార్లమెంటరీ ప్రజాస్వామ్యము కలదని ఎట్లు చెప్పగలవు?

8. భారత రాజ్యాంగము ఏకపౌరసత్వాన్ని మాత్రమే ఎందుకు సమర్థించింది?

### SECTION - 4 $1 \times 8 = 8$

ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయుము.

9. భారత రాజ్యాంగము యొక్క మౌలిక లక్షణాలేవి?

# SLIP TEST - 17

## CHAPTER-18

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. దేశములో మొదటి సార్వత్రిక ఎన్నికలు 1950లో జరిగాయి.
పై వాక్యములోని తప్పును సరిచేసి వ్రాయుము.

2. భారతదేశంలో సాధారణ ఎన్నికలు నిర్వహించేది
ఎ) భారతదేశము బి) భారత రాష్ట్రపతి సి) భారత ఎన్నికల సంఘం డి) పార్లమెంటు
సరియైన సమాధానమును వ్రాయుము.

3. SRC విస్తరించుము.

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. భారతదేశములో ఓటు వేసేటప్పుడు నిరక్షరాస్యత ప్రభావాన్ని చూపుతుంది. దీనిని అధిగమించడానికి భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గము ఏమిటి?

5. సార్వత్రిక వయోజన ఓటుహక్కు అనగానేమి?

6. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించాలని తెలియజేస్తూ రెండు నినాదాలు వ్రాయుము.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

7. భారతదేశములో అత్యవసర పరిస్థితి తర్వాత వచ్చిన సంస్థాగత మార్పులేవి?

8. భారతీయ ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధముగా వెనక్కి తీసుకుపోయింది.

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానం రాయుము.

9. ఒక పార్టీ ఆధిపత్యము అనగానేమి? అది ఎన్నికలలో మాత్రమే ఆధిపత్యమా లేక సిద్ధాంత భావజాలాలలో కూడా ఆధిపత్యమా? చర్చించండి.

# SLIP TEST - 18

## CHAPTER-19

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. శివసేన, వై.యస్.ఆర్.సి.పి, ఎ.ఐ.డి.ఎం.కె., బి.జె.పి. పై వాటిలో ప్రత్యేకమైన దానిని గుర్తించి సమాధాన పత్రంపై వ్రాయుము.
2. ఎ.బి.వాజ్‌పేయ్, వి.పి.సింగ్, రాజీవ్‌గాంధీ, హెచ్.డి. దేవగౌడ
   పైన పేర్కొన్న ప్రధానమంత్రుల పేర్లను వరుసక్రమంలో వ్రాయుము.
3. డి.ఎం.కె – తమిళనాడు
   టి.ఆర్.ఎస్ – ?
   సమాధానమును ప్రశ్నాపత్రముపై వ్రాయుము.

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. సంకీర్ణ ప్రభుత్వము అనగానేమి? ఉదాహరణము
5. రాజ్యాంగములో 73 మరియు 74వ సవరణల ప్రాముఖ్యత ఏమి?
6. ఆర్థిక సరళీకరణ విధానములోని ముఖ్యాంశాలేవి?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.
2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలు చేస్తున్న ఏవైనా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను వ్రాయుము.
8. వివిధ ప్రాంతీయ ఆకాంక్షలు సాంస్కృతిక ఆర్థిక కోణాలను ఏ విధంగా ఉపయోగించు కుంటాయి?

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానం రాయుము.

9. భారతీయ పరిపాలనా విధానములో అందరిని కలుపుకొనే స్వభావము బలహీనపడటానికి కారణమైన పరిణామాలేవి? వివిధ ప్రజలను, రాజకీయ ఆకాంక్షలను కలుపుకొని వెళ్ళగల సామర్థ్యం ఏ విధంగా దెబ్బతింటోంది?

# SLIP TEST - 19

## CHAPTER-20

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. ఈ క్రింది వానిలో ప్రచ్ఛన్న యుద్ధం గురించి ఏది సరైనది కాదు?
   ఎ) అమెరికా, రష్యాల మధ్య శతృత్వము బి) అమెరికా, రష్యాల మధ్య ప్రత్యక్ష యుద్ధము
   సి) అమెరికా, రష్యాల మధ్య ఆయుధ పోటీ డి) అగ్రరాజ్యాల మధ్య ఉన్న సిద్ధాంతపరమైన విభేధాలు
   సరైన సమాధానము వ్రాయుము.
2. అంతర్జాతీయ న్యాయస్థానము – హేగ్
   ప్రపంచ ఆరోగ్యసంస్థ – ?
   సరైన సమాధానము వ్రాయుము.
3. తాలిబన్ తీవ్రవాదులు ఈ దేశానికి చెందినవారు.
   ఎ) పాకిస్తాన్ బి) బంగ్లాదేశ్ సి) శ్రీలంక డి) ఆఫ్ఘనిస్థాన్
   సరైన సమాధానము వ్రాయుము.

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4\.

పై లోగోను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.
i) పైలోగోను కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థ ఏది?
ii) ఈ అంతర్జాతీయ సంస్థ ప్రధాన కార్యాలయము ఎక్కడ ఉన్నది ?

5\. ఈ క్రింది పట్టికను పూరింపుము.

| అమెరికా కూటమి దేశాలు | రష్యా కూటమి దేశాలు |
|---|---|
| 1. ఇంగ్లండు | 1. పోలండు |
| 2. | 2. |
| 3. | 3. |

6\. NAM ను విస్తరించుము.

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి. 2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7\. "శ్రీలంకలో జాతి వైరుధ్యాలు భారత శ్రీలంక సంబంధాలను ప్రభావితం చేశాయి" వివరింపుము.

8\. ప్రజాస్వామ్య భావన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలో కొన్ని దేశాలు ప్రత్యేక అధికారాలు కలిగి ఉండటము సరైనదని భావిస్తావా?

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానం రాయుము.

9\. ప్రపంచశాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్రను వివరించుము.

# SLIP TEST - 20

## CHAPTER-21, 22

## SOCIAL STUDIES

**Class : X** **Max.Marks : 25** **Time : 45 mts**

### SECTION - 1 $3 \times 1 = 3$

**I.** 1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 1 మార్కు.

1. 'గ్రీన్‌పీస్' అనునది

1) అమెరికన్ సైనికుల బృందం 2) ఒక ఓడ

3) అమెరికా మరియు రష్యాల మధ్య కుదిరిన సంధి 4) యూరప్ ఖండములో ఒక పర్వతము.

సరైన సమాధానమును గుర్తించి సమాధాన పత్రముపై వ్రాయుము.

2. సారా వ్యతిరేక ఉద్యమము – ఆంధ్రప్రదేశ్

మీరాపైబీ ఉద్యమము – ?

సరైన సమాధానమును గుర్తించి సమాధాన పత్రముపై వ్రాయుము.

3. పాఠశాలలో పౌర సమాచార అధికారి ఎవరు?

1) మండల విద్యాధికారి 2) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

3) పాఠశాల ఉపాధ్యాయుడు 4) జిల్లా విద్యాశాఖాధికారి

### SECTION - 2 $3 \times 2 = 6$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 2 మార్కులు

4. పర్యావరణ పరిరక్షణపై రెండు నినాదాలు వ్రాయుము.

5. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ఉన్న అసలైన స్ఫూర్తిని తెలియజేస్తుంది. దీనిని మీరు ఎలా సమర్థిస్తారు?

6. "అనంత వైవిధ్యతతో కూడిన జీవాన్ని భూమి పోషించే శక్తిని కాపాడటం" గ్రీన్‌పీస్ ఉద్యమ ముఖ్య ఉద్దేశ్యం. ఇది ఏ భావనలను తెలియజేస్తుంది?

### SECTION - 3 $2 \times 4 = 8$

1. అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

2. ప్రతిప్రశ్నకు 4 మార్కులు

7. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి?

8. సమాచార హక్కు చట్టానికి ఉన్న పరిమితులు ఏవి?

### SECTION - 4 $1 \times 8 = 8$

ఈ క్రింది ప్రశ్నకు సమాధానం రాయుము.

9. భూగోళము వేడెక్కడము వలన భూమి పై వచ్చే మార్పులేవి? దీని ప్రభావము శ్రీలంక, భారతదేశము మరియు ఇండోనేషియాలపై ఎలా ఉంటుంది ?